**Series ψYZXW** **Set-4**

प्रश्न-पत्र कोड
Q.P. Code **57**

रोल नं.
**Roll No.**

परीक्षार्थी प्रश्न-पत्र कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

# తెలుగు – తెలంగాణ

# TELUGU - TELANGANA

సమయం : *3* గంటలు | మొత్తం మార్కులు : *80*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 80*

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన ప్రశ్నా పత్రం కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **18** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నా పత్రంలోని వరుస సంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నా పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నా పత్రం ఉదయం 10.15 ని కు యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నా పత్రాన్ని చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

- Please check that this question paper contains **15** printed pages.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **18** questions.
- **Please write down the serial number of the question in the answer-book before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

**General Instructions :**

1. This Question paper contains **4** sections. **A, B, C** and **D**. All Questions are compulsory and to be written in answer sheet only.
2. Section **A** has **1** Question with internal choice Question. Attempt any **one** Question. **(5 marks)**
3. Section **B** has **2** Questions with internal choice. Attempt all **two** Questions. **(8 marks)**
4. Section **C** has **9** Questions with internal choice. Attempt all **9** Questions. **(35 marks)**
5. Section **D** has **6** Questions with internal choice. Attempt all **6** Questions. **(32 marks)**
6. Read the instruction given in the main question before writing the answer.

సూచనలు :

1. ఈ ప్రశ్నా పత్రం **ఎ, బి,** **సి** మరియు **డి** అనే **4** విభాగాలను కలిగి ఉంది. అన్ని విభాగాల ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
2. **'ఎ'** విభాగంలో ఒక ప్రశ్న అంతర్గత ప్రశ్నతో ఉంటుంది. ఒక దానికి జవాబు రాయాలి. **(5 marks)**
3. **'బి'** విభాగం అంతర్గత ఎంపికతో **రెండు** ప్రశ్నలను కలిగి ఉంటుంది. రెండు ప్రశ్నలకు జవాబులు రాయాలి. **(8 marks)**
4. **'సి'** విభాగంలో అంతర్గత ఎంపికతో **తొమ్మిది** ప్రశ్నలు ఉంటాయి. మొత్తం **తొమ్మిది** ప్రశ్నలకూ జవాబులు రాయాలి. **(35 marks)**
5. **'డి'** విభాగంలో అంతర్గత ఎంపికతో **ఆరు** ప్రశ్నలు ఉంటాయి. **ఆరు** ప్రశ్నలకూ జవాబులు రాయాలి. **(32 marks)**
6. జవాబులు రాసే ముందు ప్రధాన ప్రశ్నలో ఇచ్చిన సూచనలను చదవండి.

విభాగం – 'ఎ' 5 × 1 = 5

1. కింది **గద్యాంశాన్ని** చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి.

మానవులకు ఉత్సాహాన్ని, ఆనందాన్ని కలిగించడానికి పండుగలు ఏర్పడ్డాయి. అవి జయంతులు, నోములు, వ్రతాలు, జాతరలు ఇలా అనేక విధాలు. ఉగాది, సంక్రాంతి, దీపావళి, రంజాన్ మొదలైనవి మన సంస్కృతిని తెలిపే పండుగలు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం, గాంధీ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం, బాలల దినోత్సవం మొదలైనవి జాతీయ పండుగలు. జాతి మొత్తం చేసుకొనే పండుగలను జాతీయ పండుగలు అంటాం. ఇవి పిల్లలలో దేశభక్తిని పెంపొందిస్తాయి. శైశవదశ నుండి బాల్యదశకు చేరుకున్న బాలలకు గ్రహణధారణ శక్తి ఎక్కువగా ఉంటుందని పెద్దలు చెబుతారు. నేటి బాలలే రేపటి పౌరులు. కాబట్టి బాలలు ఉత్తమ పౌరులుగా రూపుదిద్దుకోవాలంటే వారికి క్రమశిక్షణ అవసరం. ఈ క్రమశిక్షణ అనేది పాఠశాల స్థాయినుండి ప్రారంభమవ్వాలి. జాతీయ పండుగలను పాఠశాలలో నిర్వహిస్తున్నప్పుడు వారిలో దేశభక్తి కలుగుతుంది. ఈ పండుగలను నిర్వహించినప్పుడు దేశం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన దేశభక్తులను, త్యాగధనులను గురించి విద్యార్థులకు తెలుసుకొనే అవకాశం కలుగుతుంది. స్వాతంత్ర్య సమరవీరుల పోరాటాలు, గాంధీ, నెహ్రూ మొదలైన దేశనాయకుల త్యాగాల గురించి తెలుసుకొని స్ఫూర్తిపొందుతారు.

1947 ఆగస్టు 15 న మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన విషయం మీకరందరికీ తెలుసు. దేశానికి స్వాతంత్రం తీసుకురావడం కోసం ఎందరో మహనీయులు ఎన్నో త్యాగాలు చేశారని మీరు తెలుసుకున్నారు. వారిలో నెహ్రూ ఒకరు. నెహ్రూ పూర్తిపేరు జవహర్ లాల్ నెహ్రూ. నెహ్రూ 1889 నవంబర్ 14 న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాద్ పట్టణంలో జన్మించారు. ఆయన తల్లి స్వరూపారాణి, తండ్రి మోతీలాల్ నెహ్రూ. నెహ్రూకు చిన్నతనం నుండి దేశాభిమానం ఎక్కువగా ఉండేది. నెహ్రూ స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీజీతో కలసి పాల్గొన్నారు. ఎన్నోసార్లు జైలు శిక్షను అనుభవించారు. తరువాత మనదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా సేవ చేసారు. మూడవ ప్రపంచయుద్ధం జరిగే పరిస్థితులు తలెత్తినపుడు, తన దృష్టిని అంతర్జాతీయ సమస్యలపై మరల్చి యుద్ధపరిస్థితులను నివారించారు. దీనివల్ల ప్రపంచదేశాలు ఆయనను "శాంతిదూత" గా కీర్తించాయి. నెహ్రూగారి జన్మదినమైన నవంబరు 14 ను భారత ప్రభుత్వం "బాలల దినోత్సవం" గా ప్రకటించింది.

ప్రశ్నలు :

I. కింది వానిలో జాతీయ పండుగ కానిదేది ?

(A) బాలల దినోత్సవం (B) ఉపాధ్యాయ దినోత్సవం

(C) సంక్రాంతి (D) స్వాతంత్ర్య దినోత్సవం

II. నెహ్రూ ఎక్కడ జన్మించారు ?

(A) అహ్మదాబాద్ (B) అలహాబాద్

(C) ఆదిలాబాద్ (D) గుజరాత్

III. పండుగలు ఎందుకు ఏర్పడ్డాయి ?

(A) కొత్తబట్టలు కొనుక్కోవడానికి (B) పిండి వంటలు వండుకోవడానికి

(C) ఉత్సాహాన్ని, ఆనందాన్ని కలిగించడానికి (D) బంధువులను ఇంటికి ఆహ్వానించడానికి

IV. నెహ్రూ పూర్తిపేరేమిటి ?

(A) మోతీలాల్ నెహ్రూ (B) జవహర్‌లాల్ నెహ్రూ

(C) పండిట్‌లాల్ నెహ్రూ (D) శాంతిదూత నెహ్రూ

V. ఏ దశకు చేరుకున్న బాలలకు గ్రహణధారణ శక్తి ఎక్కువగా ఉంటుంది ?

(A) శైశవ దశ (B) కౌమర దశ

(C) యవ్వన దశ (D) బాల్య దశ

**లేదా (OR)**

క్రింది **గద్యాంశాన్ని** చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకొని రాయండి.

వ్యావహారిక భాషను సాహిత్య భాషగా, కావ్య భాషగా, పఠనీయ భాషగా మలచిన ఘనుడు గిడుగు రామమూర్తి పంతులు. గిడుగు రామమూర్తి పంతులు గారి జన్మస్థలం తూర్పుగోదావరి జిల్లాలోని అమలాపురానికి మైలు దూరంలో ఉన్న ఇందుపల్లి గ్రామం. 1830 లో కోనసీమలో అనావృష్టి వల్ల కరువు కాటకాలు సంభవించాయి. ఈ ప్రాంతం నుంచి ఎన్నో కుటుంబాలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళాయి. అలా రామమూర్తిగారి తండ్రి వీర్రాజు గారు కూడా ఉద్యోగం కోసం విజయనగరం వలస వెళ్ళారు. ఈ విధంగా గిడుగు వంశం వారు విజయనగరం వాస్తవ్యులయ్యారు. గిడు వీర్రాజు, వెంకమాంబ పుణ్యదంపతులకు 29.08.1863 న రామమూర్తి గారు జన్మించారు. పర్వతాలపేటలో రామమూర్తి గారి పాఠశాల విద్య సాగింది. ఎఫ్. పరీక్షలో ఉత్తీర్ణుడయ్యాక హైస్కూల్ టీచరుగా మారారు. ఆయన పదహారవ ఏట కందికొండ రామదాసు

పంతులుగారి కుమార్తె అన్నపూర్ణతో వివాహం జరిగింది. గ్రాంధిక భాషావాదులు వ్యవహారిక భాషావాదులకు వ్యతిరేకంగా కాకినాడలో ఆంధ్రసాహిత్య పరిషత్తు స్థాపించారు. దీని ద్వారా సాహిత్య పరిషత్తు పత్రిక అనే మాస పత్రికను ప్రచురింప సాగారు. సూర్యరాయాంధ్ర నిఘంటువును తయారు చేసారు. గ్రాంధిక భాషావాదులకు పోటీగా వ్యవహారిక భాషావాదులు కూడా ఒక పత్రిక నడిపారు. నవ్యాంధ్ర వ్యాకరణం రాయించారు. వ్యవహారంలో పదాల అర్థచ్ఛాయలన్నింటిని సప్రయోగంగా వివరిస్తూ వ్యుత్పత్తిని, అర్థ విపరిణామాన్ని చూపిస్తూ ఒక నిఘంటువు తయారు చేయాలనుకున్నారు. దానికై రామమూర్తి గారు స్వీకరించిన సమాచారం వీరేశలింగం పంతులుగారికి ఇచ్చారు. కొన్ని నెలలకే ఆయన స్వర్గస్థులవడంతో ఆ వ్యాకరణం వెలుగు చూడలేదు. గిడుగు రామమూర్తి పంతులుగారు ప్రారంభించిన వ్యావహారిక భాషోద్యమం విస్తృత ఫలితాలను సాధించింది. విద్యాలయాల్లో ప్రాచీన తెలుగు కావ్యాలను బోధించే బోధనాభాషగా ప్రాచీన కావ్య భాషను కాక ఆనాడు పండితుల వ్యవహారంలో ఉన్న శిష్ట వ్యావహారిక భాషను వాడుక చేయాలని, విద్యార్థులకు శిష్ట వ్యవహారికంలో రాసే అవకాశం ఉండాలని మాత్రమే ఆదిలో వ్యావహారిక భాషోద్యమం ప్రతిపాదించింది. జీవద్భాషకు నియామకుడు రచయితే కాని లాక్షనికుడూ, వ్యాకరణ కర్తా కాదు "అని రామమూర్తి" పంతులుగారు స్పష్టం చేశారు.

విశ్వవిద్యాలయాలు వాడుక భాషను ఆమోదించడం ఆలస్యమయినా పత్రికలు, రేడియోలు, సినిమాలు వ్యావహారిక భాషను ఆమోదించాయి. రామమూర్తి పంతులుగారిచేత ఉత్తేజితులైన పలువురు రచయితలు వాడుక భాషలో గ్రంధాలు రచించి సాహిత్య భాషగా, కవిత్వ భాషగా, వ్యావహారిక భాషే మరింత గొప్పదని రుజువు చేసారు. 1969 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు అకాడమీని స్థాపించింది. పాఠ్యపుస్తకాలు వ్యావహారిక భాషలో ప్రచురిస్తున్నారు. 1969 లోనే పి.హెచ్.డి చేసే విద్యార్థులు తమ పరిశోధనా వ్యాసాలను వ్యావహారికంలో రాయడానికి శ్రీవెంకటేశ్వర విద్యాలయం అనుమతించింది. 1973 లో ఆంధ్రవిశ్వవిద్యాలయం కూడా ఆమోదించింది. 1911 లో రామమూర్తి పంతులుగారు ప్రారంభించిన వ్యావహారిక భాషోద్యం 1973 నాటికి విజయవంతమయింది. అంటే వ్యావహారిక భాషోద్యమం 62 ఏళ్ళు సాగింది. ఈ విధంగా మనం మాట్లాడే భాషను సాహిత్య భాషగా మలచిన రామమూర్తి గారు 1940 జనవరి 20 తేదీన కోటాను కోట్ల తెలుగు ప్రజల నుండి శాశ్వతంగా దూరమయ్యారు.

**ప్రశ్నలు :**

i. గిడుగు వీరాజు గారు ఉద్యోగం కోసం ఏ ప్రాంతానికి వలస వెళ్ళారు ?

(A) బరంపురం  (B) అమలాపురం

(C) విజయనగరం  (D) శ్రీకాకుళం

ii. ఆంధ్ర సాహిత్య పరిషత్తును స్థాపించినదెవరు ?

(A) అభ్యుదయవాదులు (B) వ్యవహారిక భాషావాదులు

(C) గ్రాంధిక భాషావాదులు (D) (A) మరియు (B)

iii. "జీవద్భాషకు నియామకుడు రచయితే కాని లాక్షనికుడూ, వ్యాకరణ కర్తా కాదు" అని అన్నదెవరు ?

(A) గిడుగు రామమూర్తి (B) కందికొండ రామదాసు

(C) కందుకూరి వీరేశలింగం (D) గురజాడ అప్పారావు

iv. తెలుగు అకాడమీ ఏ సంవత్సరంలో స్థాపించబడింది ?

(A) 1963 (B) 1967

(C) 1968 (D) 1969

v. రామమూర్తి గారి తల్లి పేరు ఏమిటి ?

(A) వెంకమ్మ (B) చెన్నమదేవి

(C) పుణ్యవతి (D) వెంకమాంబ

## విభాగం – 'బి'

2. కింద సూచించిన విధంగా పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. **1 × 4 = 4**

నల్గొండ జిల్లా ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న ప్రణవి, తన పాఠశాలలో జరిగిన తెలుగుభాషా దినోత్సవ వేడుకలను వివరిస్తూ, ఆదిలాబాద్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న సునీతకు రాసినట్లుగా లేఖ రాయండి.

3. కింది ప్రక్రియలలో ఒక దానికి 100 పదాలలో జవాబు రాయండి. **1 × 4 = 4**

I. దినచర్య

నీ పేరు సంతోష్, మెదక్ జిల్లాలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నావు. జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మీ పాఠశాలలో వక్తృత్వ పోటీలను నిర్వహించారు. నువ్వు ఆ పోటీలలో ప్రథమ బహుమతిని గెలుచుకున్నావు. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు నిన్ను అభినందించారు. ఈ సందర్భంగా నీకు కలిగిన భావనలు దినచర్య రూపంలో రాయండి.

II. వార్తా నివేదిక

నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. సామాన్యులు వస్తువులు కొనుగోలు చేయలేక అష్టకష్టాలు పడుతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించమని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రజలంతా ధర్నా చేశారు. ఆ ధర్నాలో పాల్గొన్న మీరు సామాన్యులు నిత్యావసర వస్తువులను కొనలేక పడుతున్న అవస్థలను వివరిస్తూ, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించమని ప్రభుత్వాన్ని కోరుతూ కింద ఇచ్చిన పదాలను ఉపయోగించి, ఏదైనా తెలుగు దినపత్రికకు వార్తానివేదికను తయారు చేయండి.

పత్రికా సంపాదకుడు – నిత్యావసర వస్తువులు – అధిక ధరలు – సామాన్యులు – కష్టాలు – ధర్నా – ఆకలి కేకలు – ప్రభుత్వం – చర్యలు – ప్రజా సంక్షేమం – దేశ భవిష్యత్తు – ధరల తగ్గింపు – ప్రజల అవస్థ – తక్షణ చర్యలు – విన్నపం.

## విభాగం – 'సి'

4. సంధులకు చెందిన కింది వానిలో ఏవైనా **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

I. కింది వానిలో పడ్వాది సంధికి ఉదాహరణను గుర్తించండి.

(A) సిద్ధపరచు (B) అక్కన్య (C) శతావధానము (D) వాడుండెను

II. సరసపుమాట – విడదీయగా

(A) సరసపు + మాట (B) సరసంపు + మాట

(C) సరసం + మాట (D) సరసము + మాట

III. పరుషములు అనగా

(A) గ జ డ ద బ (B) గ స డ ద వ (C) క చ ట త ప (D) ఆ, ఈ, ఏ

IV. "ద్వంద్వంబునం పదంబుపయి పరుషములకు గ–స–డ–ద–వలగు" – సూత్రానికి సరైన ఉదాహరణను గుర్తించండి.

(A) వాడుకంసారి (B) మీరుదలడు

(C) రారుగదా (D) తల్లిదండ్రులు

V. "కర్మధారయంబునం దత్సమంబుల కాలు శబ్దము పరంబగునపుడత్వంబును రుగాగమంబునగు" – సూత్రానికి సరైన ఉదాహరణను గుర్తించండి.

(A) పేదరాలు (B) ధీరురాలు

(C) జవరాలు (D) పేరుటురము

5. సమాసాలకు చెందిన కింది వానిలో ఏవైనా **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

I. 'అన్య పదార్థ ప్రధానమైన' సమాసమేది ?

(A) ద్వంద్వ సమాసం (B) ద్విగు సమాసం

(C) బహువ్రీహి సమాసం (D) రూపక సమాసం

II. 'ఉభయ పదార్థ ప్రధానమైన' సమాసమేది ?

(A) ద్విగు సమాసం (B) ద్వంద్వ సమాసం

(C) రూపక సమాసం (D) బహువ్రీహి సమాసం

III. కింది వానిలో ద్విగు సమాసానికి ఉదాహరణను గుర్తించండి.

(A) త్రినేత్రుడు (B) షట్చక్రవర్తులు

(C) ధనలక్ష్మి (D) అన్నదమ్ములు

IV. అంబుజగర్భుడు — ఏ సమాసమో గుర్తించండి.

(A) ద్వంద్వ సమాసం (B) ద్విగు సమాసం

(C) బహువ్రీహి సమాసం (D) ఏదీ కాదు

V. సహస్రాక్షులు — విగ్రహ వాక్యాన్ని గుర్తించండి.

(A) సహస్ర మనెడి అక్షులు (B) సహస్రముల యొక్క అక్షులు

(C) సహస్ర సంఖ్యగల అక్షులు (D) సహస్రము మరియు అక్షులు

6. కింది పద్యపాదానికి గణవిభజన చేసి దాని దిగువ నీయబడిన వానిలో ఏవైనా **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

"కరిరాజున్ బిసతంతు సంతతులచేఁగట్టన్ విజృంభించు వాఁ"

I. పై పద్యపాదంలో ఉన్న గణాలు

(A) భ ర న భ భ ర వ (B) న జ భ జ జ జ ర

(C) మ స జ స త త గ (D) స భ ర న మ య వ

II. పై పద్యపాదం ఏ వృత్తపద్యానికి చెందినది ?

(A) చంపకమాల (B) ఉత్పలమాల

(C) మత్తేభం (D) శార్దూలం

III. పై పద్యపాదంలో ఎన్నో అక్షరానికి యతిమైత్రి చెల్లుతుంది ?

(A) 11 (B) 10 (C) 13 (D) 14

IV. పై పద్యపాదంలో ఎన్ని అక్షరాలు ఉన్నాయి ?

(A) 19 (B) 20

(C) 21 (D) 22

V. భ ర న భ భ ర వ – అనే గణాలు ఏ వృత్త పద్యంలో వరుసగా వస్తాయి ?

(A) మత్తేభం (B) ఉత్పలమాల

(C) చంపకమాల (D) శార్దూలం

7. అలంకారాలకు చెందిన కింది వానిలో ఏవైనా **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

I. హైదరాబాద్ నగరంలోని మేడలు ఆకాశాన్ని తాకుచున్నాయి – ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

(A) ఉపమాలంకారం (B) అతిశయోక్తి అలంకారం

(C) ఉత్ప్రేక్షాలంకారం (D) క్రమాలంకారం

II. ఉపమాలంకార లక్షణం ఏది ?

(A) విశేష వాక్యాన్ని సామాన్య వాక్యంతో పోల్చడం

(B) ఉపమేయాన్ని ఉపమానంతో పోల్చడం

(C) గోరంతను కొండంలు చేయడం

(D) సామాన్య వాక్యాన్ని విశేష వాక్యంతో పోల్చడం

III. లక్ష్మీ సరస్వతులు సంపద విద్యలనొసగుదురు. – ఇందులో అలంకారాన్ని గుర్తించండి.

(A) యథాసంఖ్యాలంకారం (B) ఉపమాలంకారం

(C) అర్థాంతరన్యాసాలంకారం (D) అతిశయోక్తి అలంకారం

IV. క్రమాలంకార లక్షణాన్ని గుర్తించండి.

(A) ఒక వస్తువును గురించి గాని, ఒక సందర్భాన్ని గురించి గాని ఉన్నదాని కంటే ఎక్కువచేసి చెప్పడం.

(B) విశేష వాక్యాన్ని సామాన్య వాక్యం చేత గాని, సామాన్య వాక్యాన్ని విశేష వాక్యం చేత గాని సమర్థించడం.

(C) పదాలను ఒక క్రమపద్ధతిలో పద్ధతిలో వాడి, క్రమపద్ధతిలో ఉన్న పదాలతో సమన్వయం చేయడం.

(D) ఒక వస్తువు ధర్మాన్ని వేరే వస్తువులో అరోపించడం.

V. ఈ మంటలు ప్రళయాగ్ని లాగా దిక్కులన్నీ కప్పి వేస్తున్నాయి. – ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

(A) అర్థాంతరన్యాసాలంకారం (B) ఉపమాలంకారం

(C) క్రమాలంకారం (D) అతిశయోక్తి అలంకారం

8. కింది వానిలో **రెండు పదాలకు** సరైన పర్యాయపదాలను గుర్తించి రాయండి. $2 \times 2 = 4$

I. రైతు

(A) రాజు, భూపతి (B) హాలికుడు, సైరికుడు

(C) హలము, సీరము (D) ఉవిద, నారి

II. వృక్షం

(A) క్షమాజం, తరువు (B) సంద్రం, పయోనిధి

(C) కూపం, బావి (D) చెట్టు, నది

III. తారలు

(A) నటీమణులు, అధికారులు (B) చుక్కలు, నక్షత్రాలు

(C) రాజ్యాలు, సంస్థానాలు (D) గృహాలు, భవనాలు

9. జాతీయాలకు చెందిన కింది వానిలో **ఏవైనా రెండు** ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. $2 \times 2 = 4$

I. కన్నుల పండుగ

(A) చెవులకు ఆనందం కలుగునట్లు (B) కనులకు ఆనందం కలుగునట్లు

(C) పారిపోవు (D) వేచియుండు

II. సహాయ సహకారాలు అనే అర్థంలో ఉపయోగించే జాతీయమేది ?

(A) కాలికి బుద్ధిచెప్పు (B) కళ్ళలో ఒత్తులు వేసుకొను

(C) ఉడుతా భక్తి (D) అండదండలు

III. ప్రారంభం అనే అర్థంలో ఉపయోగించే జాతీయమేది ?

(A) అందెవేసిన చేయి (B) అంకురార్పణ

(C) కనుమరుగవ్వు (D) అగ్గిమీద గుగ్గిలం

10. సామెతలకు చెందిన కింది వానిలో **రెండు ప్రశ్నలకు** సరైన జవాబులు గుర్తించి రాయండి. **2 × 2 = 4**

I. ఆరోగ్యమే మహాభాగ్యం

(A) సంపదే ఆరోగ్యం

(B) ఆరోగ్యమే గొప్ప సంపద

(C) ఆరోగ్యంగా ఉండాలంటే బడ్డు ఉండాలి

(D) ధనవంతులదే ఆరోగ్యం

II. యథారాజా తథా ప్రజా

(A) ప్రజలు ఎలా ఉంటే రాజు అలా ఉంటాడు.

(B) రాజు ఎలా ఉంటే ప్రజలు అలా ఉంటారు.

(C) రాజు తన విధులు సక్రమంగా నిర్వర్తించాలి.

(D) ప్రజలు రాజు చెప్పినట్లు నడుచుకోవాలి.

III. కుక్కతోక వంకర

(A) బుద్ధి మారడం (B) బుద్ధి మారకపోవడం

(C) పారిపోవడం (D) దాక్కోవడం

11. కింది పాఠ్యాంశాలు ఏ ప్రక్రియకు చెందినవో గుర్తించి, రాయండి. **2 × 1 = 2**

I. ఎవరి భాష వాళ్ళకు వినసొంపు

(A) ప్రాచీన పద్యం (B) ప్రాచీన గద్యం

(C) లేఖ (D) వేదం

II. దానశీలము

(A) కథానిక (B) పురాణ ప్రక్రియ

(C) పద్య ప్రక్రియ (D) మినీ కవిత

12. కింది పరిచిత గద్యాంశం, పరిచిత పద్యాంశాలలో ఒక దానిని ఎన్నుకొని, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు గుర్తించి రాయండి.

**5 × 1 = 5**

గోలకొండ పాదుషాలలో ఇబ్రహీం కుతుబ్‌షా విద్యాప్రియుడు. ఈతని ఆస్థానములో కవులు, పండితులు హిందువులలో, మహ్మదీయులలో ఉండిరి. విద్యాగోష్ఠి సదా సాగుచుండెను. పాదుషా వారు పండుతులను బాగుగా సన్మానించుచుండిరి. ఇబ్రహీం కుతుబ్‌షా చాలాకాలము విజయనగరమునందు రాజాదరణమున పెరిగినవాడగుటచే ఆంధ్రభాషయందు అబిమానముగలిగి, ఆంధ్రకవులను సత్కరించుచుండెను. అద్దంకి గంగాధరకవి "తపతీ సంవరణోపాఖ్యాన" కావ్యమును రచించి ఈ పాదుషాకు అంకితమిచ్చియున్నాడు. ఇబ్రహీం పాదుషా మహబూబునగరు జిల్లాలో నివసించుచుండిన ఆసూరి మరింగంటి సింగరాచార్య మహాకవికి "మత్తగంధేభసితఛత్ర ముత్తమాశ్వ హాటకాంబర చరురంతయాన యగ్రహారములను" ఇచ్చి సత్కరించినాడు. సుల్తాన్ ఇబ్రాహీం పాదుషా సేనానియగు అమీర్‌ఖాన్ మొట్టమొదటి అచ్చతెనుగు కబ్బమగు "యయాతి చరిత్ర" కు కృతిభర్తయయి, ఆ కావ్యమును రచించిన పొన్నగంటి తెలగనార్యుని సత్కరించినాడు. ఏడవ పాదుషాయగు అబ్దుల్లా పాదుషా బ్రాహ్మణభక్తి కలవాడు. ఇతని చుట్టును ఎల్లప్పుడు బ్రాహ్మణులు పరివేష్టించి యుండెడివారు. ఈ బ్రాహ్మణుల సలహా ప్రకారము రాజుగారు నడుచుకొనుచుండిరి. ఇతడు విజ్ఞాన శాస్త్రములు, లలితకళలు, వాఙ్మయము వృద్ధిచేయుటకు ప్రయత్నించెను. అందుచే దేశదేశాల్లోని విద్వాంసులు ఈతని ఆస్థానమునకు వచ్చుచుండిరి. గోలకొండ పట్టణంలో **1589** ప్రాంతములో మహామారీ పీడ సంభవించెను. లెక్కలేనంతమంది మరణించిరి. చివరకు కొందరు సాదువులు పీర్ల పంజాలు, తాబూతులు పట్టుకొని భజనలతో ఊరేగిరి. తత్ఫలితముగా ఆ మహామారి పీడవదలెను. తత్ జ్ఞాపక చిహ్నముగా కృతజ్ఞతా సూచకముగా మహమ్మదు కులీకుతుబ్‌షా పాదుషావారు **1591** సంవత్సరమున హైదరాబాదులో తాబూతు ఆకారమున చార్మినారు నిర్మాణము గావించిరి.

**ప్రశ్నలు :**

I. 'యయాతి చరిత్ర' ను రచించినదెవరు ?

(A) అద్దంకి గంగాధరకవి (B) పొన్నగంటి తెలగన

(C) మరిగంటి సింగరాచార్య (D) ఆదిరాజు వీరభద్రరావు

II. ఆసూరి మరింగంటి సింగరాచార్య మహాకవి ఎక్కడ నివసించే వాడు ?

(A) కరీంనగర్ (B) మహబూబ్ నగర్

(C) ఆదిలాబాద్ (D) నల్గొండ

III. చార్మినారు నిర్మాణాన్ని చేపట్టినదెవరు ?

(A) అజంఖాన్ (B) మహమ్మద్ కులీ కుతుబ్‌షా

(C) ఇబ్రహీం కుతుబ్‌షా (D) ఔరంగజేబు

IV. తపతీ సంవరణోపాఖ్యాన కావ్యం ఎవరికి అంకితం ఇవ్వబడింది ?

(A) అమీర్‌ఖాన్ (B) అబ్దుల్లా కుతుబ్‌షా

(C) అజంఖాన్ (D) ఇబ్రహీం కుతుబ్‌షా

V. పై గద్యాన్ని రచించినదెవరు ?

(A) అలిశెట్టి ప్రభాకర్ (B) శ్రీనాథుడు

(C) ఆదిరాజు వీరభద్రరావు (D) సామల సదాశివ

**లేదా (OR)**

కింది పద్యాంశాన్ని చదివి, ఇచ్చిన ప్రస్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి. **5 × 1 = 5**

నిజమానతిచ్చితివి నీవు మహాత్మక !
మహిని గృహస్థధర్మంబు నిదియ
యర్థంబుఁ గామంబు యశమును వృత్తియు
నెయ్యది ప్రార్థింప నిత్తు ననియు
నర్థలోభంబున నర్థిఁ బొమ్మనుటెట్లు ?
పలికి లేదనుకంటెఁ బాప మెద్ది
టెట్టి దుష్కరుని నే భరించెదఁ గాని
సత్యహీనుని మోవఁజాల ననుచుఁ
బలుకదే తొల్లి బూదేవి బ్రహ్మతోడ
సమరమున నుండి ఇరుగకఁ జచ్చుకంటెఁ
బలికి బొంకక నిజమునఁ బరంఁగు కంటెఁ
మాసధనులకు భద్రంబు మఱియుఁ గలదె.

I. ఈ పద్యాంశం ఏ పాఠంలోనిది ?

(A) నగరగీతం (B) శతకమధురిమ

(C) దానశీలము (D) భిక్ష

II. యశము అనగా

(A) సంపద (B) రాజ్యము

(C) బలము (D) కీర్తి

III. సమరము అనగా

(A) లోభము (B) యుద్ధం

(C) అర్థము (D) పాపము

IV. ఎటువంటి చెడ్డపని చేసినవాడినైన భరిస్తాను కాని, ఆడినమాట తప్పినవాడిని మాత్రం మోయలేనన్నది ఎవరు ?

(A) బ్రహ్మ (B) భూదేవి

(C) ఈశ్వరుడు (D) ఆదిశేషుడు

V. మానధనులకు వారికి మేలైన మార్గమేది ?

(A) యుద్ధంలో వీరమరణం పొందడం (B) మాటకు కట్టుబడి ఉండడం

(C) సత్యంతో బ్రతకడం (D) పైవన్నీ

## విభాగం – 'డి'

13. కింది వానిలో **మూడు** ప్రశ్నలకు మూడు, నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి. **3 × 2 = 6**

I. సిరిమూట గట్టుకొని పోవం జాలిరే ? అనడంలో బలిచక్రవర్తి అంతర్యమేమై ఉంటుంది ?

II. నగర జీవితంలోని ప్రతికూల అంశాలను ఇంత కఠినంగా వర్ణించడంలో కవి అంతర్యం ఏమిటి ?

III. నిజమైన త్యాగి ఎవరు ? అతని లక్షణాలెట్లా ఉంటాయి ?

IV. పల్లెకు – నగరానికి గల తేడాలు తెలపండి.

14. కింది వానిలో **రెండు** ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి. **2 × 2 = 4**

I. మనుమరాలి మాటలు విని తాతయ్య ఎందుకు అబ్బురపడ్డాడు ?

II. సంపాదకీయాల్లోని భాష, శైలి ఎట్లా ఉంటుంది ?

III. 'తెలంగాణము ఈజిప్టువలె ప్రపంచపు అంగడి' అనడానికి కారణాలు రాయండి.

15. కింది వానిలో **ఒక** ప్రశ్నకు వ్యాసరూప సమాధానాన్ని రాయండి. **1 × 4 = 4**

I. ఒక పత్రికలోని సంపాదకీయాలను చదివితే ఆ పత్రిక ఆలోచనా ధోరణులను, దృక్పథాన్ని అర్థం చేసుకోవచ్చు. దీనిపట్ల మీ అభిప్రాయాలను సోదాహరణంగా వివరించండి.

II. గోలకొండ పట్టణము పాఠ్యభాగ సారాంశాన్ని సొంమాటల్లో రాయండి.

16. కింది వానిలో **ఒక** ప్రశ్నకు వ్యాసరూప సమాధానాన్ని రాయండి. **1 × 4 = 4**

I. భిక్ష పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

II. దానశీలము పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

17. కింది వానిలో ఒక పద్యానికి ప్రతిపదార్థం రాయండి. **1 × 6 = 6**

I. సిరిలేకైన విభూషితుండె యయి భాసిల్లున్ బుధుండౌదలన్
గురుపాదానతి కేలనీగి చెవులందున్విన్కి వక్త్రంబునన్
స్థిర సత్యోక్తి భుజంబులన్విజయమున్ చిత్తంబునన్ సన్మనో
హర సౌజన్యము గల్గినన్ సురభిమల్లా ! నీతి వాచస్పతీ !

II. వేదపురాణశాస్త్ర పదవీ నదవీయసియైన పెద్దము
త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖాధిరూఢ య
య్యాదిమ శక్తి, సంయమివరా ! యిటు రమ్మని పిల్చె హస్తసం
జ్ఞాదరలీల రత్నఖచితాభరణంబులు ఘల్లుఘల్లనన్.

18. కింది వానిలో **రెండు** ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలను రాయండి. **2 × 4 = 8**

I. సీతారామ కళ్యాణం గురించి రాయండి.

II. శ్రీరామ సుగ్రీవుల మైత్రి ఎలా ఏర్పడిందో వివరించండి.

III. సీతాన్వేషణ వృత్తాంతాన్ని వివరించండి.

IV. రామరావణ యుద్ధాన్ని గురించి రాయండి.

---